# తెలుగు మాస్టారి స్వగతం

ఎవడక్కడ నీకు తెలుగు? ఆ? వరల్డు హ్యూమరేమిటోయి... ఏమిటిది?... హ్యూమరు అంటే ఒకటే, అంతేగానీ వరల్డు హ్యూమరు, కంట్రీ హ్యూమరూ ఊరి హ్యూమరూ వీధి హ్యూమరూ... ఇలా రకరకాలుగా ఉంటుందేమిటి? ఆ? ఒహో అదా, ప్రపంచంమీద ప్రపంచం మొత్తంమిద మాస్తే మరెన్నో గలవు. ఇవన్నీ మాపించారా అక్కడలేదు. లేనప్పుడు ఎందుకీ సభలు? మొత్తం హాస్యం అంతా మాపించాలంటే, సంవవత్సరాల పాటు మాపించాలంటే సంవత్సరాలు






-రావి కొండలరావు

జరగాలోయి సభలు! అంతేగాని రాజకీయ సమావేశాల్లా అనేవి, అలా మూడు రోజులు, నాల్గురోజులూ ఏమిటి? ఆగదక్కడ, నాలుగు హాస్యవ్యాసాలు చదివేసి, నాలుగు హాస్యోపన్యాసాలు చేసేసి హాస్యసభలంటావు?... అదీ ప్రపంచ హాస్యం అంటావూ... తప్పక్కడ. అపహాస్య సభలన్నారు కొందరు వీటినే నేమిటి? అంత హాస్య



మొత్తంగా జరిగే హాస్య సభలన్న మాట అవి..? నేను ప్రపంచ హాస్యం అనుకున్నాన్లే. నాకేం తెలుసూ? అంటే ప్రపంచం మొత్తంమీద ఉన్న హాస్యం ఈ సభల్లో గుప్పించేశారా?— అదెలాగా? కుదరదక్కడ ఏ కొంత మందో ఏ కొంతమందికో హాస్యం చెప్పి ఉంటారు. అంతేగానీ మొత్తం ఎవరు చెప్పగలరోయి? ప్రపంచం మీద మాసుకుంటే, ఎన్నెన్ని హాస్య విధానాలు, హాస్యగాళ్ళు, హాస్యరచయితలు ఎందరెందరో ఉంటారు. వీళ్లైనా ఎక్కడొచ్చారు నీ సభకి? రానప్పుడు ప్రపంచం లోని హాస్యమంతా అదే అని ఎలా అనుకోమంటావు?

హాస్యము అనగానేమి? హాసమును తెప్పించునది. హాసము అనగా నవ్వు.. నవ్వు తెప్పించునది హాస్యము. ఈ విధంగా నవ్వు తెప్పించే ప్రక్రియలు ఎన్నో కలవు

సభల్లోను మన తెలుగు హాస్యం ఎంతవరకూ మాపించా
వోయ్— ఏది, తెనాలి రామలింగడేడి? మన విదూషకుల
హాస్యమేదీ? ఆ మన పూర్వ ఉద్గ్రంథములలో దాగియు
న్న మహత్తర హాస్యాన్ని గురించి చెప్పవెందుకూ? తెల
దు, చిలకమర్తి లక్ష్మీనరసింహము, కందుకూరి వీరేశలిం
గము మొదలగు ఆధునికుల హాస్యమైనా చెప్పి.. సినిమా
హాస్యం చెప్పారా ఒకవేళ... ఆ... అది తగదు సుమా
ఈ సినిమాల్లో ఓ హాస్యగాడు ఝుమ్మని పరిగెత్తుతూ
వచ్చి ధామ్మన పడిపోతాడు. అది హాస్యం, నవ్వమంటా

రు సినిమావాళ్లు "ఈ ఇడ్లీ ఎంత" అని సంభాషణ
ఉందనుకోండి, దాన్నీ హాస్యంగా పలికించమంటార
ఎలాగ? ఈ ఇడ్లీ ఇంత? అని హాస్యగాడు పలికితే అ
హాస్యం అయిపోయి కూర్చుంటోంది. లేదా ఓ నత్తి
వాడ్ని, మూగవాణ్ణి, చెవిటివాణ్ణి పెట్టి వాళ్ళనుం
హాస్యం లాగాలని మాస్తారు అంచేత, ఇలాంటి సినిమ
హాస్యాన్ని మాపించావంటే మాత్రం వచ్చినవాళ్ళ
నవ్వరు, నవ్వుకుని వెళ్ళిపోతారు లేదా నవ్విపోతారు.

దేనికైనా ఒక స్థాయి, విశిష్టతే ఉంటాయి ఓయ్
అలాగే హాస్యమునకూ ఉన్నాయి. ఇదివరలో నేను చిత్ర
ములలో హాస్యమును అనుభవించగల్గితిని. అతనెవరు
రేలంగా...ఆ అతను మంచి హాస్యగాడులా కన్పించాడు.
నాకు. ఇప్పుడతడు వెయ్యడం లేదా.. ఒహో అదా..
పరమపదించివాడా.. నాకు తెలీదులే. ఈ సినిమ
పత్రికలూ అవీ నేను మాడను అందులో రాసి ఉంట
రు అతని మృతిని గురించి. ఆ విధముగా చక్కని హాస
మును సృష్టించు, చేయించు, అంతేగానీ, మాటల
తిప్పిచెప్పడం, ఇక్కడి అక్షరాన్ని అక్కడ పెట్టి హాస్య
అనటం ఏమిటోయిదంతా? నవ్వు ఈ సినిమాల్లో
హాస్యంపాళ్ళు గలరీళ్లో అవేమిటో— ఆ రాళ్ళు
ఆరీళ్లె కత్తించి, వాళ్ళకి మాపించేయి. దెబ్బకి పారి
తారు. మళ్ళీ హాస్యం మాట ఎత్తకుండా. ఈ సా
ఇలాంటి సభలు జరిపించినపుడు నాకు చెప్పు. ఆ
సినిమా హాస్యం రీళ్ళువేసి మాపించేదాం నాలుగు.

హ్యూమరు అన్నది ఆంగ్లంమాట. అదెలా పుట్టిం
మన హాస్యరసము అన్న మాటనుంచి పుట్టింది
నుంచి హ్యూ తీసుకున్న ఆంగ్లేయుడు రసమునుం
రస్ అన్నాడు ఆంగ్లంలో మధ్యలో 'మ' తగిలిం
హ్యూమరస్ అన్నాడు. అదే హ్యూమరసము. దీన
మనవాళ్ళు తెలివిగా హ్యూమరసాత్మకము, హ్యూమ
సోత్పన్నము అని— ఇలా వాడుతున్నారు. ఇందులోనుం
ఇంకా ఎన్నో పుట్టించవచ్చు. బావామరదళ్ళ హాస్య
ఉంది. మరదలు మంచి హాస్యకత్తె. దాన్ని హ్యూమర
లు అను! తప్పలేదు. గొప్ప హాస్య రచయితగానీ, హా

గాడుకానీ చనిపోతే హ్యా 'మరణము' అను. మరులు గొల్పుట అని ఉందనుకో, అది హాస్యంగా లేదా వినోదంగా మరులుగొల్పటం అయితే హ్యామరులుగొల్పుట' అవుతుంది. ఈ విధంగా ఎన్నైనా ఏర్పాటు చేసుకో అది, ఆంగ్లాంధ్ర సంకరం అంటే నాతోచెప్పు "సంకరం కాదు— మన పదాలనుంచి తీసుకుని హ్యామర్ అని పేనాడు కనక, మన మాటరా అది, అని నేను నొక్కి వక్కాణిస్తాను.

అవునూ ఏప్రిల్ మాసంలోని ఒకటోతేదీ రోజున హాస్యాలు చేస్తార్ట.. హాస్యం ఆడతారుట దేనికలాగ? అదేదో దేశ సాంప్రదాయం., అలా అలా మనకీ వచ్చేసిందా.. పోనీ అలాక్కానీ. ఒహో.. ఒకళ్ళని ఏడిపించడం తద్వారా హాస్యం అనుభవించడమూనా.. బావుంది నాయనా, వాడేడిస్తే నీకు హాస్య మేమిట్రా... తగదక్కడ, ఎవరో మీదగ్గర బంధువులు వచ్చిపోయారని చెప్పడం, వాడు తారెత్తిపోయి వోరెత్తి ఏడుస్తూ, పరుగెత్తుకెళ్ళి అక్కడెవరూ చావకపోతే, అది నీకు ఆనందమూ, ఫూల్ చేయడంకోసం అంటావా?... అసలెందుకలా చెయ్యడం అని నా పాయింట్. ఒకర్ని ఫూల్ చేయడంలో నీకు ఆనందం ఏమిట్రా ఫూల్!.. ఫూల్ అనగానేమి? తెలివతక్కువ వాడు అని ఫాలము అనగా నుదురు. నుదుటి మీద బ్రహ్మ ఏం రాస్తాడు? వాడి వాడి కర్మ ఫలం రాస్తాడు. ఫాలము మీద రాయిబడినదీ— ఫలము ఒకడికి బుర్రలో తెలివితక్కువగా ఉందనుకో అది, నుదుటి మీద తెలుస్తుంది. అనగా ఫాల లిఖితమై తెలుస్తుంది. అలా తెలివితక్కువ తనము ఫాలం ద్వారా తెలిసినప్పుడు, వాడు ఫూల్ అనిపించుకొంటాడు. ఫాలము అన్న మాటనుంచి, ఫలము అన్న మాటనుంచి 'ఫూల్' అన్నది ఇలా పుట్టిందని నువ్వు అర్థం చేసుకో ఆ అవును ప్రతీ ఆంగ్ల పదము మన తెలుగు లేదా, సంస్కృత భాష నుండే పుట్టాయి. నేను లోగడ నీకిచ్చాను కొన్ని ఉదాహరణలు! ఆ.

అందువల్ల ఒకర్ని హాయిగా వినోదపరచి ఆనందించు అంతేగానీ? ఏప్రిల్ ఫూల్ అని పేరుపెట్టి వాడిని ఏడ్పించి, నువ్వు ఆనందం తెచ్చుకోకు. అలా చేస్తే వాడ్ని ఫూల్ చెయ్యాలనుకొని నువ్వే ఫూల్ అవుతావు! ఫూల్ అంటే హిందీలో పువ్వులుఅదెలా పుట్టిందీపూలు అనే మన తెలుగు నుంచి పుట్టింది పూలు— ఫూల్ అయితే, ఫూల్ నుంచి ఇంగ్లీషువాడు ఫ్లవర్ అన్నాడు. చూశారా.

అందువల్ల నన్ను ఒకడిని ఫూల్ చేయడం అంటే అతనికి పూలని అందించడం అన్నమాట. ఈ అర్థంలో చెప్పుకుందాం మనం. తప్పేంలేదు. అర్థములు పలురకములు. అర్థము అన్న మాటనుంచే 'అర్థమెటిక్స్' అన్న ఆంగ్ల... ఏమిటోయ్ అలా పరుగెడుతున్నావు.. ఓరి రాస్కెల్..సుత్తి సుత్తి కొడుతున్నావా... ఆగక్కడ.. సుత్తికి ఆంగ్లమున హేమర్ అంటారు. చెప్పిందేదో మంచి హాస్యమయితే అది హ్యామరు లేకుంటే అది హేమరు అందువల్ల ఈసారి నువ్వు వరల్డు హ్యామరు మహా సభలు పెట్టించు... రమ్మంటే నేనూ వస్తాను గంటలతరబడి సుత్తికొడతాను... ఇంకానా, ఇది చాలంటావా... పోనీ అలాక్కానీ!

## బంధు వర్గం

*"అమ్మా! కోతుల్నుంచీ మనుషులు తయారయ్యారని మా మేష్టారు అన్నారు! నిజమేనా?" అడిగాడు బాబిగాడు స్కూలు నుంచి ఇంటికొస్తూనే!*

*"ఏమో నాయనా! మీ నాన్న వైపు బంధువుల సంగతి నాకంతగా తెలీదు!" భర్త వేపు రుస రుస లాడుతూ చూసి అందామె.*


